విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 16, జులై-2024 4 పేజీలు

ప్రజాసమస్యలుపరిష్కారానికి చర్యలు : కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో ప్రజా సమస్యలు వేగవంతంగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కనప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారులు సూక్ష్మ స్థాయిలో పరిశీలించాలని చెప్పారు. జిల్లాలోపారిశుద్ధ్యకార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 217 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లాపరిషత్ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సిపిఓ ఎస్.రాజు డిపిఓ సుస్మిత, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశి వారెడ్డి, జిల్లా

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, జిల్లా మేనేజర్ లక్ష్మీ నరసింహారావు, జిల్లా బిసి వెల్ఫేర్ఆఫీసర్వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా రొట్టెలపండుగ

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : చరిత్రలో నిలిచేలా ప్రపంచ ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండాపరిశుభ్రతకు అత్యంతప్రాధాన్యతఇవ్వాలని అధికారులను రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రొట్టెల పండుగ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి మంత్రి అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19లో తాను మంత్రిగా దర్గాలో శాశ్వత మరుగుదొడ్లు, సిమెంటు రోడ్లు, ఘాట్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, రొట్టెల పండుగలో పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అదేవిధంగా ఇప్పుడు కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, పార్కింగ్ ప్రదేశాల్లో కూడా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శాఖలవారీగా సమీక్షించారు. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, వైద్యారోగ్యశాఖ, మత్స్యశాఖ, అగ్నిమాపక తదితర శాఖలవారీగా చేపట్టిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. పారిశుద్ధ్యనిర్వహణకు సుమారు 5వేలమందిని ప్రైవేటుగానియమిస్తున్నామని, పార్కింగ్ ప్రదేశాల్లో టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. 12 తాగునీటి స్టాల్స్ ఏర్పాటుచేసి నిరంతరంభక్తులకు స్వచ్ఛమైన నీటిని అందించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. 2వేల మందితో పటిష్ట పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసు అధికారులు మంత్రికి వివరించారు. ఘాట్ల వద్ద నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు అగ్నిమాపపశాఖ ద్వారా10 పంపుల ద్వారా వాటర్‌ను పంపింగ్ చేయనున్నట్లు చెప్పారు. 45మంది గజఈతగాళ్ళు, రెండు బోట్లలో గస్తీ ఏర్పాటుచేసినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. కసుమూరు, ఏఎస్‌పేట దర్గాలకు నిరంతరం బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. వైదారోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్‌స్టాల్స్, 57రకాలమందులు, అంబులెన్స్‌లుఅందుబాటులోఉంచుతున్నట్లుచెప్పారు. స్పెషలిస్టు వైద్యులను కూడా వైద్యశిబిరాల్లోఅందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. విద్యుత్‌సరఫరాకు అంతరాయం లేకుండా, ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలుతీసుకుంటున్నట్లు విద్యుత్‌శాఖ ఎస్ఈ తెలిపారు. రొట్టెల పండుగ వచ్చే భక్తులందరూ సంతృప్తి చెందేలా అధికారులందరూ పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి డాక్టర్‌పొంగూరు నారాయణ మీడియాతో మాట్లా డుతూ ఈనెల17వ తేదీ నుంచి సుమారు వారం రోజుల పాటు రొట్టెల పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

2

నెల్లూరు జిల్లా యస్పిగా

బాధ్యతలు స్వీకరించిన కృష్ణకాంత్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జిల్లా యస్పి.గా జి.కృష్ణకాంత్ భాధ్యతలు స్వీకరించారు సాదారణ బదిలీలలో భాగంగా కర్నూల్ నుండి నెల్లూరు జిల్లాకు యస్పిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల గంజాయి నిర్మూలన విధానంలో భాగంగా జిల్లాలో పరిస్టితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలురూపకల్పన చేస్తామన్నారు. మహిళలపై జరిగే నేరనిర్మూలన మహిళ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణ నేరనియంత్రణ, ట్రాఫిక్ తదిర సమస్యలపై ప్రధానంగా ద్రుష్టిసారించికార్యాచరణరూపకల్పన, చట్టవ్యతిరేక కార్యకలా పాలకుపాల్పడితేకఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. సంఘ విద్రోహశక్తులపై ప్రత్యేక నిఘా పెట్టడం పెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకుఎల్లవేళలా అందుబాటులో ఉంటాప్రజల సహకారంతోవారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ద్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అలాగే పోలీసులు, వారి కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ప్రజలు, మీడియా మిత్రులస్నేహపూర్వక సహకారం ఎంతో అవసరం సమన్వయంతో ముందుకెల్దామ న్నారు. అనంతరం సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు, యస్.బి, డిసిఆర్బిపోలీసు కార్యాలయసిబ్బంది, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు నూతన ఎస్పీనీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సోమిరెడ్డి ప్రశ్నలకు నీళ్లు నమిలిన ఇరిగేషన్ ఎస్ఈ

విశాలాంధ్ర-రాపూరు : సోమశిల, కండలేరుడ్యాంలను పరిశీలించారు. అనంతరం రాపూరు మండల పరిధిలోని గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యేలతో కలిసి అధికారులతో మంత్రులు నిమ్మలరామా నాయుడు, పొంగూరు నారాయణ, ఆనం రామనారా యణరెడ్డి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించిన సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమశిల, కండలేరు ప్రాజెక్టులతో పాటు సర్వేపల్లికి సంబంధించిన పలు అంశాలను మంత్రుల దృష్టికి సోమిరెడ్డి తీసుకెళ్లారు. కండలేరు ఎడమ కాలువ ఎత్తిపోతల ప్రాజెక్టు పెండింగ్ కరెంట్ బిల్లులు, సోమశిలదక్షిణ కాలువ అటవీ అనుమతులు, దేగపూడి - బండేపల్లి కాలువ పనులతోపాటుపలుఅంశాలపై మంత్రి నిమ్మల రామానాయుడుకువినతుల సమర్పణరియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జానుంచి కాలువలు, కాలువకట్టలు, కాలువ పోరంబోకులను కాపాడాలని కోరిన సోమిరెడ్డి డిసెంబర్ లో మొదటి పంట సాగుకు నీటి విడుదలజరుగుతున్న సమయంలోనే ఓఅండ్ఎంపనులకుటెండర్లు పిలిచి ఫిబ్రవరిలో పనులు చేసినట్లుచూపి18కోట్ల బిల్లులు చేయడంపైఅధికారులను ప్రశ్నించిన సోమిరెడ్డి. దీనిపైపూర్తిస్థాయిలో సమాధానం చెప్పలేక నీళ్లునమిలిన సెంట్రల్ డివిజన్ ఎస్ఈ కృష్ణమోహన్. అక్టోబర్ నాటికి పూర్తి చేయాల్సినపనులకు నవంబర్‌లో నీటి విడుదల తర్వాత డిసెంబరులో టెండరౌ లవడం, కాలువ నిండా నీళ్లు పారుతున్నసమయంలో పూడిక తీశారని జనవరినెలాఖరులో బిల్లులు పెట్టడం, ఆర్నెళ్లు మెయింటెనెన్స్ గడువు ఉండగానే ఫిబ్రవరిలో బిల్లుల కోసం కోర్టును ఆశ్రయించడంపై సమాధానం చెప్పలేకపోయిన ఎస్ఈ ఐదేళ్లలో పనులు చేయకుండానే రూ. 150 కోట్లకు పైగా స్వాహా చేశారనితెలిపిన చంద్రమోహన్ రెడ్డిసర్వేపల్లి నియోజకవర్గంలో పనులు చేయకుండానే చేసినట్టుచూపి బిల్లులు చేసుకున్న వ్యవహారంపై విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంత్రి నిమ్మల రామానాయుడుని కోరారు. అందుకు ఆయన తక్షణం దీనిపైన విచారణ జరిపి నివే దిక అందజేయాలని దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమా

2

మీరు సెలవుపై వెళ్లండి

నెల్లూరు మేయర్ పై రూరల్ ఎమ్మెల్యే, టిడిపి నేతలు ఒత్తిడి

నెల్లూరులో వికృత రాజకీయ క్రీడ ప్రారంభం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరులో అధికార పార్టీ నేతలు వికృత రాజకీయ క్రీడ ప్రారంభించారు. గిరిజన మహిళ అయిన మేయర్ ను ఎలాగైనా దించి అగ్రవర్ణాల నేతలు పీఠాన్ని కైవసం చేసుకోవాలని కుటిల యత్నాలు ప్రారంభించారు. సాధారణంగా తెలుగుదేశం అధిష్టానం ఇలాంటి కుటిల రాజకీయాలకు ఒప్పుకోదు. కానీ వైసీపీలో నుంచి వచ్చిన రూరల్ ఎమ్మెల్యే, నెల్లూరు కార్పొరేషన్ లో చక్రం తిప్పుతున్న ఒక అధికార పార్టీ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ ఈ రాజకీయ వికృత క్రీడకు తెర లేపారు.

గిరిజన మేయర్‌కు వేధింపులు

నెల్లూరు మేయర్ స్రవంతి జయవర్ధన్ గిరిజన మహిళ. ఎన్నికల ముందు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తో పాటు టిడిపిలోకి వెళ్లారు. అక్కడ వారి వేధింపులు తట్టుకోలేక మళ్ళీ వైసీపీ పంచన చేరారు. ఎన్నికల్లో తెలుగుదేశం గాలివీచి రూరల్ ఎమ్మెల్యేగా టిడిపి నుంచి శ్రీధర్ రెడ్డి గెలుపొందారు. ఈ నేపథ్యంలో శ్రీధర్ రెడ్డి ఆయన అనుచరులు మేయర్ స్రవంతి భర్త పై ఫోర్జరీ కేసు నమోదు చేయించారు. కేసులు చూపి భయపెట్టి మేయర్ స్రవంతిని తన పదవికి సెలవు పెట్టాలని ఒత్తిడి ప్రారంభించారు. వారి ఒత్తిడి భరించలేక మేయర్ భర్త నెల్లూరులో అందుబాటులో ఉండడం లేదు. రూరల్ ఎమ్మెల్యే అనుచరులు మేయర్ ఇంటి చుట్టూ ఆమె భర్త కోసం తిరుగుతున్నారు. ఎలాగైనా మేయర్ చేత సెలవు పెట్టించాలని వారి ప్రయత్నం.

మేయర్ పీఠంపై రూప్ కుమార్ కన్ను

నెల్లూరు మేయర్ పీఠంపై డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కన్నేశారు.

నెల్లూరు మేయర్ ఎస్టీ రిజర్వేషన్ . అందువల్ల అవిశ్వాసం పెడితే

మళ్లీ గిరిజనులనే మేయర్ గా నియమించాల్సి ఉంటుంది. అందువల్ల అవిశ్వాసం కాకుండా ప్రస్తుతం ఉన్న మేయర్ తో సెలవు పెట్టిస్తే ఇన్చార్జి మేయర్ గా తాను కొనసాగవచ్చని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ ఆలోచన. ఆయన ఆలోచనకు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అండగా నిలిచారు. ఈ కోణంలో ఇటీవల కమిషనర్ సంతకాలు ఫోర్జరీ జరిగాయి అంటూ అందుకు కారణం మేయర్ భర్త జయవర్ధన్ అని బదిలీ అయిన నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఈ కేసును బూచిగా చూపి రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మేయర్ పై సెలవు పెట్టాలని తీవ్రస్థాయిలో ఒత్తిడి ప్రారంభించారు. కానీ ఆమె ససేమిరా అంటుండడంతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి సంస్కృతి తెలుగుదేశం పార్టీలో లేదు. ఈ ఎన్నికల్లో అనూహ్య విజయం తర్వాత నెల్లూరులో కుట్ర వేధింపు రాజకీయాలకు తెర లేపడం చర్చనీయాంశంగా మారింది. ఈ కుట్ర రాజకీయాలకు తెలుగుదేశం అధిష్టానం ఎలా జెండా ఊపింది అనేది రాజకీయ విశ్లేషకుల ప్రశ్న. మొత్తం మీద నెల్లూరులో రాజకీయ వికృత క్రీడ ప్రారంభమైంది. ఈ ఆటవిక రాజకీయంలో గిరిజన మహిళను బలిచ్చేందుకు పావులు కదుపుతున్నారు. వారు చేసే అకృత్యానికి తెలుగుదేశం పార్టీ అప్రతిష్టను మూటగట్టుకునే ప్రమాదం ఉంది.

చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా రొట్టెలపండుగ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ పండుగకు ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా 20 లక్షల మందికి పైగా బారాషహీద్ దర్గా సందర్శనకు విచ్చేస్తారని చెప్పారు. కులమతాలకతీతంగా అందరూ విచ్చేసి స్వర్ణాల చెరువులో కోరిన కోర్కెలు తీరేందుకు రొట్టెలు పట్టుకోవడం, తర్వాత సంవత్సరంలో వచ్చి కోర్కె తీరిన అనంతరం మళ్లీ రొట్టెలు వదలడం గత 400 సంవత్సరాలకు పైగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతుందన్నారు. ఏడాదికేడాది భక్తుల సంఖ్య పెరుగుతుందంటే అది బారాషహీద్ దర్గా పట్ల భక్తులకున్న ప్రగాఢ విశ్వాసమన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగ నిర్వహణపై అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సంపూర్ణ చర్యలు తీసుకుంటున్నామని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు, ఎలక్ట్రిసిటీ, ఫైర్ అధికారుల పర్యవేక్షణ, దివ్యాంగులకు సౌలభ్యంగా ఏర్పాట్లు, స్వచ్ఛంధసంస్థల వారు భోజనాలు ఏర్పాటు చేస్తే వారికి వసతుల కల్పన, తదితర అంశాలపై కలెక్టర్‌తో పాటు అన్నీ శాఖల అధికారులతో మాట్లాడినట్లు మంత్రి నారాయణ తెలిపారు. బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు సంబంధించి 95 శాతం మేర పనులన్నీ పూర్తయ్యాయని, మిగిలిన 5 శాతం కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఏఎస్పీలు సౌజన్య, గాదె శ్రీనివాసరావు, శ్రీనివాసులు, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద, సిటీ ప్లానర్ దేవీకుమార్, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, మున్సిపల్ ఎస్ఈ సంపత్‌కుమార్, విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, మత్స్యశాఖ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపివో సుస్మిత, ఆర్డీవో మలోల, తహశీల్దార్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి ప్రశ్నలకు నీళ్లు నమిలిన ఇరిగేషన్ ఎస్ఈ

(మొదటి పేజీ తరువాయి)

వేశంలో కండలేరు నీటి సామర్థ్యం,తక్షణమే చేయవ లసిన మరమ్మత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం దేవా దాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ప్రస్తుతం ఏర్పడిన టీడీ పీ,బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం రైతుల భాధలు,కష్టాలకు వి ముక్తి చూపే విధంగా ముందుకు పోతుందన్నారు.నెల్లూరు మంత్రి నారాయణ పిలుపు మేర కు జలవనులశాఖ మంత్రి సీఎం అనుమతితో కండలేరును (తెలుగు గంగ)స్వయంగా చూసి రైతుల బాధ లు తెలుసుకోని అధికారులకు సూచ నలు దిశా నిర్దేశం చేయడం జరిగింద న్నారు.జలవనుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు మాట్లా డుతూ తెలుగుదేశం,జనసేన,బీజేపీ కూటమి కలిసి పూర్వం వైసీపీ ప్రభు త్వం లో జరిగిన దగా కోరును ని యంత్రణ చేసేందుకే నడుం బిగించామన్నారు.సోమశిల,అన్నమయ్య ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం చేత కాని పాలన వల్లన తక్షణ మరమ్మ తులు చేయకపోగా కనీసం గేట్లు కు గ్రిస్ పెట్టలేదన్నారు.ప్రస్తుతం తక్షణ మే అవసరమైన మరమ్మతులకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధు లు విడుదల చేసేందుకు కృషి చేస్తా మని మంత్రి తెలియజేశారు.ఈ కా ర్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొం డ్ల రామకృష్ణ, గూడూరు శాసనం సభ్యులు,సునీల్ ,ఉదయగిరి నియే జకవర్గ శాసన సభ్యులు, సూళ్లూరు పేట శాస నసభ్యులు మరియు రా పూరు మండల ప్రముఖులు ప్రము ఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన పాల కవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి,మాజీ సోసైటీ చెర్మన్ చెన్ను బాస్కర్ రెడ్డి,మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, నల్లవడ్ల వేంటరమణా రెడ్డి,తిరుపతి పార్లమేంట్ జిల్లా మైనారటి ఉపాధ్యక్షులు షేక్ ముక్తార్, రాష్ట్ర టిడిపి ఎస్ సి సెల్ కార్య నిర్వహక కార్యదర్శి పచ్చిగళ్ళ ర త్నం,టిడిపి తిరుపతి పార్లమెంట్ అధికారి ప్రతి నిది నువ్వుల శివరామ కృష్ణ, రాపూ రు పట్టణ టిడిపిఅద్యాక్షులు ఏదోటి కోటీశ్వరనాయుడు, మూరం రెడ్డి, మధుసూదన్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, బొమ్మిరెడ్డి రవీంద్రారెడ్డి,టీడీ పీ, బీజేపీ,జనసేన కార్యకర్తలు నాయకులు, అధికారు లు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆషాడ మాసాన ఇంటింటా గోరింట సందడి

విశాలాంధ్ర - కొండాపురం : ఆషాడ మాసం వచ్చిందంటే ప్రతి ఇంట గోరింటాకు పండాల్సిందే. గోరింటాకు చెట్టు ఎక్కడ ఉన్నా ఆకులు తెచ్చుకుని రుబ్బుకొని పెట్టుకోవడం తెలుగు నాట ఏళ్ల తరబడి వస్తున్న సంప్రదాయం. గోరింటాకు గౌరీ దేవికి ప్రతీకగా పేర్కొంటారు. పండుగలు, పుట్టినరోజులు, పెళ్లిరోజుల్లో అమ్మాయిలు చేతులకు , కాళ్లకు గోరింటాకు తప్పనిసరి. ఎన్నో ఔషధ గుణాలున్న గోరింటాకు వేడుకలను అతివలు ఆషాడంలో ఉత్సాహంగా జరుపుకుంటారు. గోరింటాకు వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. గోరింటాకు మహిళలకు అందంతోపాటు ఆరోగ్యాన్ని కూడా అందజేస్తుంది. గోరింటాకు లోని ఔషధ గుణాలు శరీరంలో వేడిని తగ్గిస్తుంది . రోగ నిరోధక శక్తి పెంచి రక్తప్రసరణ జరిగేలా చేస్తుంది. గర్భాశయ వ్యాధులను దూరం చేస్తుంది. వానాకాలంలో వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఫంగల్ ఇన్ఫెక్షన్ కు గోరింటాకు మందులా పనిచేస్తుంది. గోరింటాకు తలకు పెట్టుకుంటే చుండ్రు బాధ తగ్గుతుంది. చేతులపై రకరకాల ఆకృతులు అలంకరించడం వల్ల సృజనాత్మకత పెరుగుతుంది. ఒకరి చేతులకు మరొకరు గోరింటాకు పెట్టుకుంటూ కబుర్లు చెప్పుకోవడంతో కుటుంబ బంధాలు కూడా బలపడతాయి. ఆషాడ మాసమంతా గోరింటాకుతో అతివలు చేసే సందడి అంతా ఇంతా కాదు.

ఉపాధి హామీలో ఉపాధి కరువాయే...?

చేతినిండా పనిలేదు ...?చేసిన పనికి సొమ్ము లేదు...?

కుటుంబ పోషణ భారం అంటున్న ఉపాధి కూలీలు...?

విశాలాంధ్ర-వరికుంటపాడు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు పేద మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నాయి .ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ప్రతి కుటుంబానికి 100 కూలీలు ఉండేలా ఉపాధి పనులుకల్పించేవారు. తద్వారా ప్రతి కుటుంబానికి 25 వేల రూపాయలు ఉపాధి వేతనాలు ద్వారా లబ్ధి చేకూరడం వల్ల కుటుంబ పోషణ భారం తగ్గేది. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా వ్యవసాయం చేసుకునే అన్నదాతలకు కూడా పంట కాలువలు, పిచ్చి మొక్కలు, చెట్లను తొలగింపు, భూమి చదును వంటివి చేయడం వల్ల రైతులకు ఆర్థిక భారం తగ్గి వ్యవసాయానికి ఆసరాగా ఉండేవి. ఇది ఇలా ఉండగా ఈ ఏడాది మాత్రం నూతన ఉపాధి పనులు మంజూరు కాకపోవడంతో ఉపాధి పనులు లేక ఉపాధి కూలీలు కొన్నిచోట్ల పూర్తిగా పనులు లేకపోవడం, కనీసం రైతాంగ పనులు కూడా లేకపోవడం తో ఉపాధి పనులు లేక కుటుంబ పోషణ కష్టమై పేద మధ్యతరగతి కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నారని,కూలీలు రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే పనులు కల్పించకపోవడంతో ఇటు కూలీలు అటు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ఈ ఏడాది కూలీలకు నామ మాత్రం గా ఉపాధి పనులు కలిపించడం తో ఆ పనులకు వెళ్లిన కూలీలకు నెలలు గడుస్తున్న వేతనాలు అందక పోవడం తో జీవనం సాగించలేక అల్లాడు పోతున్నారు. తొలుత ఎన్నికల కోడ్ పేరు తో పనులు కలిపించడం లో అధికారులు నిర్లక్ష్యం చూపారు.ఇది ఇలా ఉండగా పనులు కల్పించకపోవడంతో కొన్ని ప్రాంతాలలో కూలీలు జిల్లా ఉన్నత అధికారి దృష్టికి సైతం తీసుకెళ్లిట్లు సమాచారం. అయినప్పటికి పనులు కలిపించడం లో అధికారులు మీన మీసాలు లెక్కిస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలిలు చేసిన పనులకు వేతనాలు ఎందుకు రాలేదు అని కొన్ని ప్రాంతాలలో అధికారులను నిల దీస్తున్నప్పటికి వారి నుండి సరైన సమాధానం రాకపోవడం తో తాము ఎవరికీ చెప్పుకోలని పెదవి విరుస్తున్నారు. ఇప్పటికి అయిన సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రత్యేక దృష్టి పెట్టి పనులనుకల్పించడం తో పాటు , చేసిన పనులకు వేతనాలు అందేలాగా చూడాలని ఇటు రైతులు అటు కూలీలు కోరుతున్నారు.

రొట్టెలపండుగకుఅన్నిఏర్పాట్లు పూర్తి-ఎస్ఈ వివిజయన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రొట్టెల పండుగకుఅన్నిఏర్పాట్లు పూర్తిచేయడంజరిగిందని ఎస్ఈవివిజయన్తెలిపారు. భక్తులకు 24/7నిరంతర విద్యుత్సరఫరా దర్గా సేవలో15 మంది డిప్యూ టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, 22 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, 150 మంది ఓఎం సిబ్బంది.దర్గా ఆవరణలో విద్యుత్ శాఖ స్టాల్ ఉంటుంది.భక్తులు విద్యుత్ పరంగా ఏ సమస్య ఉన్న తెలుపవచ్చు బారా షాహిద్ దర్గా నందు ఈనెల 17 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు రొట్టెల పండుగ జరుగుతుంది కావున రొట్టెల పండుగకు విచ్చేయుచున్న భక్తులకు నిరంతర మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అందులో భాగంగాసోమవారంఎస్ఈబార షాహిద్ దర్గాను సందర్శించి దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్ఫా ర్మర్స్ లను పరిశీలించడంజరిగినది. మంత్రులుపొంగూరు నారాణ ఆనంరామనారాయణరెడ్డి , నెల్లూరు రూరల్సఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిజిల్లా కలెక్టర్ సూచనలు మేరకు దర్గాలో భక్తులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండానిరంతర విద్యుత్ సరఫరాకు నాలుగు 315 కెవిఏ ట్రాన్స్ఫార్మర్స్ ,ఒక 250 కేవీఏ ట్రాన్స్ఫార్మర్స్,5 160 కేవీఏ ట్రాన్స్ఫార్మర్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు, 125 కెవిఏ డిపార్ట్మెంటల్ జనరేటర్ నుకూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దాదాపు 2200 కెవిఏ సామర్థ్యంతో నిరంతర విద్యుత్ కు అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్ఈతెలిపారు.గత 10 రోజుల నుంచి ఐ.ఈ. సెక్షన్ సిబ్బంది దర్గాలో పనులు చేస్తున్నారని తెలి పారు. అలాగే షాపులు పెట్టుకునే వాళ్లు ఖచ్చితంగాఎర్తింగ్, చేసుకోవాలని తెలిపాము,ప్రతి షాప్ ఎర్తింగ్ చేసుకున్నారా లేదా అని అన్ని షాపులు పరిశీలిస్తున్నామని తెలిపారు.ఈ ఐదు రోజులు మా సిబ్బందికి మూడు షిఫ్ట్ లతో డ్యూటీలు వేసామని తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు ఒక షిఫ్ట్, సాయంత్రం 5 నుంచి రాత్రి 10 వరకు ఒక షిఫ్ట, రాత్రి 10 నుండిమరుసటిరోజు ఉదయం 8 వరకు ఒక షిఫ్ట్ మూడు షిఫ్ట్ గా డ్యూటీలువేసావనిఒక్కొక్క షిఫ్టోఒక డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక అసిస్టెంట్ ఇంజనీరు,నలుగురు విద్యుత్ సిబ్బంది ఉంటారని అలాగే రాత్రికూడాఅదేవిధంగాఉంటారనిసాయంత్రం పీక్లోడ్అందరూ లైటింగ్ ఉపయోగిస్తారు కాబట్టి ఆ పీక్ లోడ్ లో అదనంగా ఒక డిప్యూటీఎగ్జిక్యూటివ్ఇంజనీరు ఇద్దరు అసిస్టెంట్ ఇంజనీర్స్ ఎనిమిది మంది సిబ్బంది పెట్టామనిమా విద్యుత్ స్టాల్ నందు రిసెప్షన్ కౌంటర్ ఓపెన్ చేస్తున్నామని అక్కడ ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఒక జూనియర్ ఇంజనీరు ఇద్దరు స్టాఫ్ ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఈ 5 రోజులు ఐ.ఈ. సెక్షన్ సిబ్బంది అంత దర్గా ప్రాంగణంలోనే ఉండాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా విద్యుత్ సరఫరాలో ఎటువంటి చిన్న అంతరాయం కూడాకలగ కుండా అన్నిజాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలోడిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ అసిస్టెంట్ ఇంజనీర్, లక్ష్మీనారాయణ, అనిల్ లైన్ ఇన్స్పెక్టర్స్ మధు, నారాయణ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులమీదబిజెపిచేసినఆరోపణకు ఖండన-సిపిఐ నగర కార్యదర్శిఅరిగెలసాయి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ఆదివారంబిజెపినాయకులు నిర్వహించిన విలేఖరుల సమావేశంలోనమామిగంగే రాష్ట్రనాయకులుమిడతల రమేష్ మాట్లాడుతూ,కొంత మంది కమ్యూ నిస్టుల ముసుగులో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని, హిందువులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారనిఅన్నారు.దీని మీద సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయిఖండించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐనెల్లూరునగర సమితి నుంచి తెలియజేయడం ఏమనగా టిప్పు సుల్తాన్ విగ్రహం నెల్లూరు నగరంలో ఏర్పాటు చేయాలని మా పార్టీ ఎలాంటి తీర్మానం చేయలేదు. స్వాతంత్రపోరాటంలోభాగస్వామిగా టిప్పు సుల్తాన్ ను మేము గౌరవిస్తాం. టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయుటకు మా పార్టీ ఎలాంటితీర్మానంఅంతర్గతంగా గానిబహిర్గతంగాగానిచేయలేదు.పార్టీ సభ్యులుఎవరైనా అలాంటిడిమాండ్ ను పార్టీ పేరుతోచేసిఉంటేఅదికేవలం వారివ్యక్తిగత విషయంతప్ప పార్టీ నిర్ణయంకాదుఅనిఅరిగెల సాయి తెలియజేశారు.

ఇరిగేషన్ కాలువపైఆక్రమణ తొలగించాలి : సిపిఐ

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నగరంలోని పొగ తోటలోఇరిగేషన్ కాలువఆక్రమణలకు గురైనందున చర్యలుతీసుకోవాలని సోమవారం జరిగిన గ్రీవెన్స్ నందు సిపిఐ నాయకులు జాయింట్ కలెక్టర్ కువినతిపత్రంఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేంద్ర,లీలా మోహన్,ప్రజావేదిక జిల్లా అధ్యక్షులు నరసింహారావు 44వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈవిషయం మీదఇరిగేషన్ అధికారులు, నగరపాలక సంస్థ అధికారులు రెవెన్యూ అధికారులు సంయుక్తంగాపరిశీలనజరపాలని జాయింట్ కలెక్టర్అధికారులనుఆదేశించారు అనివారు తెలిపారు.

కండలేరు గురుకుల పాఠశాలను జూనీయర్ కాలేజిని సందర్శించిన వైద్యాధికారిణి

విశాలాంధ్ర-రాపూరు:వేపినాపి ప్రాద మిక అరోగ్య కేంద్రం వైద్యాధికారిని ప్రమిలా రాజకుమారి, వైద్య సిబ్బం ది తో కలసి కండలేరు డ్యామ్ బాలి కల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను సందర్శించ డం జరిగింది.మొత్తం పాఠశాల కలి యతిరిగి భోజనశాల మరియు పరి సరాలు పరిశుభ్రం గా ఉండటాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థినులను సమావేశపరచి వా రికి జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద మలే రియా, డెంగీ,చికెన్ గున్యా, మరి యు ఫైలేరియా వ్యాధుల వ్యాప్తి, నివారణ పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు దోమలు పెరగ కుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకో వాలి, ఫ్రైడే డ్రైడే, నీటి నిల్వలను నిర్మూలించడం మొదలగు విషయా ల పైన అవగాహన కల్పించడం జరిగింది. అలాగే స్టాప్ డయేరియా కాంపెయిన్ క్రింద అతిసార వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, చేతుల పరిశుభ్రత, త్రాగునీరు కాచి చల్లార్చి కొని త్రాగవలసినదిగా మరి యు ఓఆర్ఎస్ ద్రావణం ఎలా త యారు చేసుకోవాలో చెప్పడం జరి గింది. ఈనెల 18 నుండి ఆగస్టు 02 తేది వరకు జరిగే లెప్రోసి కేసుల ఇం టింటి సర్వే గురించి,లెప్రోసి వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు చికిత్స గురించి వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిహెచ్ సి వేపినాపి సిహెచ్ఓ ఎస్ కె. నజీమున్నిసా,పి హెచ్ ఎన్ హసీనా,హెల్త్ సూపర్వైజర్ లింగ మూర్తి, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర రావు, ఏఎన్ఎం శిరీష మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్వర వైద్యం అందించడం లేదని ఆసుపత్రి ముందు బైఠాయింపు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక కందు కూరు ఏరియా ఆసుపత్రిలో తన భార్యకు ప్రసూతికి సంబంధించిన వైద్య సదు పాయాలు సత్వరమే అం దించడంలో వైద్య సిబ్బంది జాప్యం చేశారని దానివల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఏర్ప డిందని గర్భవతి అయిన వై ఎలిజిబెత్ భర్త ఆసుపత్రి ముందు సోమ వారం సాయంత్రం బైఠాయించాడు దీంతో ఆసుపత్రి వద్ద అలజడి వాతావరణం నెలకొంది ఈ విషయమై ఏరియా ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యురాలు డాక్టర్ ఇంద్రాణిని విశాలాంధ్ర వివరణ కోరగా వై ఎలిజిబెత్ అనే ఆవిడ గర్భవతిని ఇది నాలుగవ కాన్పుని ఆమె కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కందుకూరు ఏరియా ఆసుపత్రికి ఈనెల 13వ తేదీ రావడం జరిగిందని ఆమెకు అప్పటి నుంచి వైద్య సదుపాయాలు అందించామని ఉమ్మనీరు పోవడం బేబీ చెయ్యి బయటకు రావడం హిమోగ్లోబిన్ శాతం అతి తక్కువ ఉన్న నేప థ్యంలో ఆపరేషన్ చేయాల్సి ఉన్నదరిమిలా ఇబ్బంది తలెత్తుతుందని ఒంగోలు రెఫర్చేశామని ఈ సమయంలో అవగాహన లేని ఎలిజిబెత్ భర్త ఆసుపత్రి ముందు బైఠాయించి ఆసుపత్రి సిబ్బందిని దుర్భా షలాడడం జరిగిందన్నారు వైద్య సదుపాయం అందించడంలో ఎక్కడ రాజీ పడబోమని డాక్టర్ ఇంద్రాణి చెప్పారు. ఎంత వారించినా వినకుండా ఆసుపత్రి ముందు బైఠాయించి విధులకు ఇబ్బందులు కలిగిస్తున్నందువల్ల పోలీసులకు సమాచారం అందించామని ఆమె వివరించారు

టిప్పు సుల్తాన్ విగ్రహాన్నిఏర్పాటుకు అనుమతివ్వాలి

విశాలాంధ్ర-నెల్లూరు:నెల్లూరులో టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్ కోరారు సోమవారం అఖిల పక్ష నాయకులు ప్రజా సంఘాలనాయకులుకలిసి కలెక్టర్కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగాసిపిఐ నెల్లూరునగర సహాయ కార్యదర్శి సయ్యద్సిరాజ్, ముస్లింఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా రాష్ట్ర మైనారిటీ జేఏసీ నాయకులు షేక్ ఆసిఫ్ బాషా మీడియాతో మాట్లాడుతు, స్వాతంత్ర్య సమర యోధుడు హజ్రత్ టిపు సుల్తాన్ విగ్రహం నెల్లూరు నగరంలో ఏర్పాటు చేయాలనికోరారు,కానీ కొందరు బీజేపీ నాయకులు విగ్రహం ఏర్పాటుకు అడ్డు పడి టీపు సుల్తాన్ మీద అబద్ధపుప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. శ్రీరంగ పట్నం లో ఉన్న టీపు సుల్తాన్ కోటలో ఇప్పటికీ ప్రాచీన దేవాలయం ఉంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజ్యాంగంలో టిప్పుసుల్తాన్ చరిత్ర గురించి ఆయన చిత్రం సహా రాసి ఉన్న మాట గుర్తు చేసుకొని టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేయాలి అని కోరుతు న్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షుడు మౌలానా అబ్దుల్ అజీజ్, మైనారిటీ నాయకులు ఉమర్ ఫరూక్, సయ్యద్ బాబా, మొహమ్మద్ షాహుల్,ముదవర్తి బాబు, అబ్దుర్ రెహేమాన్,షంషీర్, షబ్బీర్,తదితరులుపాల్గొన్నారు.

విద్యార్థిని మృతికి తల్లి దండ్రులకు న్యాయం :కలెక్టర్

విశాలాంధ్ర-రాపూరు:గురుకుల విద్యార్థినిమృతికి తల్లి దండ్రులకు న్యాయం చెస్తామని కలెక్టర్ తెలిపారు.రాపూరుఅరుం ధతీయ వాడకు చెందిన అడసనప ల్లి షరిన డక్కిలి మండలంలోని డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాలలో ఐదవ తరగతి చదువుతూ జ్వరంతో చెన్నై ప్రభుత్వ ఆసుపత్రి లో మృతి చెందింది, తమ బిడ్డ మృ తికి గురుకుల పాఠశాల ఉపాధ్యా యులే కారణమని డక్కిలి తాసిల్దా ర్ శ్రీనివాసులకు వినతి పత్రం అంద జేశారు , చిన్నపిల్లల పట్ల ఉపాధ్యా యులు అశ్రద్ధ చూపవద్దని బోరున విలపించారు.ఈ సందర్భంగా తల్లి దండ్రులు మాట్లాడుతూతమ బిడ్డకు జరిగిన అన్యాయం మరి ఏ తల్లిదం డ్రులకు జరగకూడదని ఆవేదన వ్యక్తం చేశారు, తమ కుటుంబానికి న్యాయం జరగకపోతే డక్కిలి గురు కుల పాఠశాల ముందు ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు, తిరుపతి జిల్లా కలెక్టర్ తమకు న్యా యం చేస్తానని ఫోన్లో మాట్లాడారని తెలిపారు, ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కృష్ణ మా దిగ మృతి చెందిన శెరీనా మృతదే హానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఉదయ్ కృష్ణ మాదిగ మాట్లాడుతూ. మూ డు రోజుల నుంచి జ్వరం ఉన్న విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడు ఎందుకు పట్టించుకోలేదు తెలపాల ని అన్నారు, మృతి చెందిన కుటుం బానికి ప్రభుత్వం తగిన న్యాయం చెయ్యకపోతే ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని అని తెలి యజెసారు.కార్యక్రమంలో,ఎంఆర్ పి ఎస్,ఎంఎస్ పి,ఎంఎస్ ఎఫ్, రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయ కులు పాల్గొన్నారు.

జలదంకి తహసిల్దార్ ను కలిసిన జనసేన నేతలు

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి మండల తాసిల్దార్ ను జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, తోట మురళి తదితరులు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. మండలంలోని పలు సమస్యలను తాసిల్దార్ ఎన్. వాసు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తేలపోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల అవగాహన సదస్సు

విశాలాంధ్ర- జలదంకి : జలదంకి బిట్ 1, బిట్ 2 సచివాలయాల పరిధిలోని కౌలు రైతులకు సోమవారం వ్యవసాయ శాఖ కార్యా లయంలో అవగాహన సదస్సు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శైలజ కౌలు గుర్తింపు కార్డు ఆవశ్యకత తెలియజేశారు. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పథకాలను వివరించారు. పంటల సాగుకు అవసరమైన సబ్సిడీ విత్తనాలతో పాటు, పంటల రుణాలు పొందవచ్చన్నారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించి పంటల నష్టం జరిగితే, కౌలు రైతులకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం గుర్తింపు కార్డు కలిగిన ప్రతీ రైతుకు అందజేయటం జరుగుతుందన్నారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి కౌలు రైతు,వారు సాగు చేసుకొంటున్న పొలాలకు సంభందించి కౌలు గుర్తింపు కార్డులను పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ వో లు,వి ఏ ఏ లు,కౌలు రైతులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్య నేరం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ. డాక్టర్ యం ప్రియంవద

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ మీటింగ్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం. ప్రియంవద అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో పి సి పి ఎన్ డి టి 1994 చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. అదేవిధంగా పుట్టబోయేది ఆడబిడ్డ లేదా మగ బిడ్డ అని అడగకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు స్కానిం గ్ సెంటర్లలో లింగ నిర్ధారణకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి అటువంటి స్కానింగ్ కేంద్రాలపై తగిన చర్యలు తీసుకోవాలని అడ్వైజరీ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో డీ జీ వో డాక్టర్ టీ శైలజ, యం. డి డాక్టర్ తులసి రామ్ చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ హరి ప్రసాద్ మాచవరం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్ కుమార్ వైద్యాధికారిణి డాక్టర్ పి. బ్యూలా గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రొట్టెల పండుగ కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :400 ఏళ్ల ఘన చరిత్ర గల రొట్టెల పండుగ కు హాజరయ్యే భక్తులకుఎటువంటిఇబ్బందులు లేకుండాకమిటీ సభ్యులు సేవాదృక్పథంతోపనిచేయాలని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మాత్యులుడా. పి నారాయణఅన్నారు. ఘనచరిత్ర గలశ్రీహజరత్ బారా షహీద్ దర్గా ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా జరిగింది. రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డా.పినారాయణ, రాష్ట్రదేవాదాయ, ధర్మాదాయశాఖామాత్యులుఆనం రామనారాయణరెడ్డిసమక్షంలో కమిటీప్రమాణస్వీకాం కార్యక్రమం నిర్వహించారు . ఈసందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గతంలోతమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దర్గా అభివృద్ధికివిశేషకృషిచేశామనిమౌలికవసతులుసమకూర్చడంతో పాటు ఘాట్ పరిసరాలు పరిశుభ్రతకు కృషి చేయడంతో రొట్టెలపండుగకువచ్చేభక్తులు ఏడాది కేడాదికిపెరుగుతూవస్తున్నారన్నారు.రాష్ట్ర దేవదాయ శాఖమంత్రిఆనంరామనారాయణ రెడ్డి మాట్లాడుతూహిందూ ముస్లింసమైక్యతకుతార్కాణంగాఅందరంకలిసిమెలిసిజరుపుకునే ఘనమైన పండుగరొట్టెల పండుగఅని, పవిత్రమైన, ప్రశస్తమైన ప్రార్థనస్థలాల అభివృద్ధిలో అందరంకలసి పనిచేసిభవిష్యత్తుతరాలకుమంచిసాంప్రదాయాలనుఅందించేందుకుకృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలోనెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి,ఉదయగిరిశాసనసభ్యులు కాకర్లసురేష్, తెలుగుదేశం పార్టీ నాయకులుఅబ్దుల్ అజీజ్, కోటంరెడ్డిగిరిధర్ రెడ్డి,తాళ్లపాక అనురాధ,పలువురుకార్పొరేటర్లుపాల్గొన్నారు.

చక్రాల ట్రస్టు వ్యవస్థాపక దినోత్సవం

08

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: చక్రాల వారి ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గీతామయి వృద్ధాశ్ర మంలోసోమవారంఅన్నదాన వితరణ కార్యక్రమం ట్రస్ట్ ధర్మకర్తలు ఆదిశంకర ధ్యానమందిర సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మేనేజర్ స్వామిసమయా నందనాద ఁతమట్రస్ట్వ్య వస్థాపక దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గీతామయిఆశ్రమంలోవృద్ధులకుఅన్నదాన వితరణకావించామని దాదాపు 1006మంది వృద్ధులు విద్యార్థులుఅన్నప్రసాదస్వీకరణకావించారని తెలిపారు.మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈనాటి ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణతోపాటుగీతామయిబాలల ఆశ్రమం విద్యార్థులకు నోటు పుస్తకాలు కలములు అందజేశామనితెలిపారుగత 15సంవత్స రాలుగా ట్రస్టు తరుపున పేద విద్యార్థులకు వృద్ధాశ్రమం పేద బ్రాహ్మణ వివాహములకు ఉపనయనములకువైద్యపరంగా ఆర్థికసహాయములు అందిస్తున్నామని తెలిపారు గత సంవత్సరం 22మంది విద్యార్థులకుకాళహస్తివృద్ధాశ్రమమునకు వైద్య పరంగాఇద్దరికీ పదివేల రూపాయలుచొప్పున మొత్తం2లక్షల50వేల రూపాయలు అందించామని తెలిపారుఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం గావించినధర్మకర్తలకు ధ్యానమందిం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే వృద్ధాశ్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు పారగురువెంకట శ్రీధరశర్మ,అన్నవరం సత్యనారా యణగన్నవరంప్రభాకర్ శర్మ ఒంగోలుసుధాకరశర్మరామాయణంమణిశంకర్శర్మ ములుముడి ఉదయ్ కుమార్ శర్మ,చక్రాల లక్ష్మీరమణమూర్తి,వంకహరి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ను కలిసిన పాస్టర్లు...

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :కందుకూరు నియోజక వర్గం లోని ఐదు మండలాలకు చెందిన పాస్టర్లు కందుకూరు పట్టణానికి చెందిన గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ఆధ్వర్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును సోమవారం గౌరవ పూర్వకంగా కలిశారు. నాగేశ్వర రావు ఎమ్మెల్యేగా విజయం సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నాగేశ్వరరావు గారిని ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. పాస్టర్లకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చని ఎమ్మెల్యే నాగేశ్వర రావు పాస్టర్లకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ ఆంతోని బాబు,శ్యామ్,జోసఫ్ కుమార్, కాలేబు, యాకోబు, దేవ కుమార్,లాబాను, యేసుదాసు, సామ్యేలు, నాగేశ్వర రావు తదితర పాస్టర్లు ఎమ్మెల్యే నాగేశ్వర రావును మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

1998 ఎంటిఎస్ టీచర్లను రెగ్యులర్ చేయాలని మంత్రులకు వినతి

విశాలాంధ్ర -రాపూరు:1998 ఎంటిఎస్ టీచర్లను రెగ్యులర్ చేయాలని , ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం ఇంకా పలు సమస్యలు తో కూడిన వినతి పత్రాలు వేరువేరుగా పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవ దాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, భారీ నీటి పారుదల శాఖ మంత్రినిమ్మలరామా నాయుడు, వెంకటగిరి శాసనసభ్యు లు కురుగొండ్ల రామకృష్ణ లకు విన తి పత్రాలు అందజేశారు. ఆదివారం జిల్లాలోని సోమశిల, కండలేరు సం దర్శించేందుకు రాష్ట్రానికి చెందిన ముగ్గురు మంత్రులు వచ్చిన సంద ర్భంగా ఎంటిఎస్ టీచర్లు కండలేరు డ్యామ్ అతిథి గృహంలో మంత్రు లను కలిశారు. 1998 డీఎస్సీ లో ఉత్తీర్ణత పరీక్షలో మొదటి జాబితా లో ఇంటర్వ్యూ కి హాజరుయ్యా ము .మేము మెరిట్ మార్కులు సాధించినప్పటికి రెండవ జాబితాలో ఇంటర్వ్యూ కి వచ్చిన అభ్యర్థులకు ఉద్యోగాలు వచ్చాయి. అప్పటి ము ఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు కి విన్నవించగా, అప్పటి విద్య శాఖా మంత్రివర్యులు గంట శ్రీనివా సరావు ,ఎమ్మెల్సీలు, ఉన్నత అధికా రులతో కమిటీ ని వేసారు . ఈకమిటీ 4534 మంది అభ్యర్ధులకు నాయ్య ము చేయాలనీ నీవేదిక ఇచ్చింది. తరువాత ప్రభుత్వం మారిపోయిం ది. జూన్ 17 వ తేదిన 2022 లో అప్పటి ప్రభుత్వం మీ ప్రభుత్వం లో కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేయాలని నిర్ణయించి 2023 ఏప్రిల్ 13వ తేదిన కనీస వేతనం కల్పిస్తూ, కాంట్రాక్ట్ పద్దతి ద్వార నియామకా లు చేసారని పేర్కొన్నారు. పదవి విరమణ వయస్సు 60 సంవత్స రములు గా

నిర్ణించారని, 1998 లో ఉద్యోగాలు పొంది ఉంటె 62 సంవ త్సరాలు వచ్చే వరకు ఉద్యోగము చేసేవాళ్ళము,పించను సదుపాయ ము ఉండేది .2023 ఏప్రిల్ 13న నియామకము అయ్యాము, కానీ పదవీవిరమణ వయస్సు, పించను, వేతనము పెరుగుదల కోల్పయినా మని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్ప టికి చాలా మంది ఉద్యోగ విరమణ పొందినారని, అందువల్ల ప్రభుత్వం మాపై కనికరించి మమ్మలను రెగ్యు లర్ చేయాలనీ, పించను వసతి కల్పించాలని, విధి నిర్వహణలో మృతి చెందిన వారికి కారుణ్య నియామకాలు , ఎక్స్ గ్రేషియా అం దజేయాలని విజ్ఞప్తి చేశారుమా వయస్సును పరిగణలోకి తీసుకొని మాకు సమీప గ్రామాలలో పని చేసే విధంగా, కౌన్సిలింగ్ నిర్వహించగల రని విజ్ఞప్తి చేశారు. 25 సంవత్సరా లు సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఉద్యో గాలు పొంది కూడా 60 సంవత్సరాలు ఉద్యోగ విరమణ వయస్సు నిబంధనలతో ఉద్యోగ విరమణ పొందిన వారికి మినిమం పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను రాష్ట్ర ము ఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎస్ ఉపాధ్యా యులు ఎం.వెంకటేష్ చౌదరి, జనా ర్ధన్ రెడ్డి ,చంద్రమౌళి, సుబ్బారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

15 వ అర్థిక నిధులతో డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలి-పఠాన్

విశాలాంధ్ర-రాపూరు:15 వ అర్థిక సంఘం నిధులు రాష్ట్రం లోని 12, 918 గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరై వుంటె రాపూరు మేజర్ పంచాయతీ రాపూరు లోని డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఓ గంగయ్య కు వినతి పత్రం అందజెసామని మండల ఆర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ నూరెనభి తెలియజెసారు. ఈ సంద ర్భంగా మిడియాతో మాట్లాడుతూ రాపూరు టౌన్‌లోగల 3 వ వార్డ్ - తుమ్మల దొడ్డి వీధిలో గల నూతన తుమ్మల దొడ్డి డ్రైనేజీ కాలువ, తు మ్మల దొడ్డి వీధిలో మరియు లక్ష్మి పురం వీధిలో మరియు రాపూరు టౌన్ లో అవసరం ఐన దగ్గర డ్రైనే జీ చిన్న సైడ్ కాలువలు రాష్ట్ర ప్రభు త్వం ఇటీవల 15 వ అర్థిక సంఘం నిధులు రాష్ట్ర లో గల పంచాయతీ 250 కోట్లు మన ఆంధ్ర రాష్ట్రంలో 12,918 గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేసినందున అందులో భాగంగా రాపూరు మేజర్ పంచాయతీ కు నిధులు మంజూరు అయి ఉంటే అందులో భాగంగా రాపూర్ టౌన్ లోడ్రైనేజీ కాలువలు నిర్మించి రాపూర్ టౌన్ డ్రైనేజీ సమ స్య లు పరిష్కరించాలని అని రాపూరు టౌన్ లో వర్ష కాలం లో రాపూరు టౌన్ 32 వీధుల వర్షపు నీరు అంటే సత్తెమ గుంట, కొత్త పేట, ఫ్రెండ్ మె స్ వీధి, రైస్ మిల్ వీధి, కొలిమి వీధి మొదలగు రాపూర్ టౌన్ 32 వీధుల వర్షపు నీళ్లు కేవలం ఒక్క తుమ్మల దొడ్డి డ్రైనేజీ కాలువ నుంచే వెళ్ళాలి అని రాపూరు టౌన్ డ్రై నేజీ సమస్య లు పరిష్కరించాలని ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశామని పఠాన్ నూరెనభి తెలియజెసారు.

గిరిజన గురుకుల పాఠశాలలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని గిరిజన సంక్షేమ గురుకుల పాటు శాలలో సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సి పాల్ కె.క్రిస్టియా నజెమ్స్ తెలియజె సారు. ఈ సందర్భంగా క్రిస్టియా నజె మ్స్ తెలియజెస్తూ వాతావరణ పరి స్థితులకు అనుగుణంగా వస్తున్న వ్యాధులు డెంగ్యూ,మలెరియా, చికి న్ గున్యా,డయెరియాలపై ప్రాదమిక అరోగ్య కేంద్రం డాక్టర్ సుదర్శనమ్మ విద్యార్ధులకు అవగా హన కల్పించారు.

విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవితో వేమిరెడ్డి భేటి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవిని మర్యాద పూర్వకంగా కలిశారు సోమ వారం అమరావతిలోని సచివాలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులు ఈ సందర్భంగా గొట్టిపాటి రవికి సత్కరించారు. అనంతరం పలు అంశాలపై మంత్రితో చర్చించారు.జిల్లాకుసంబంధించి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

నేడు ఏకలవ్య నగర్‌లో ఆధార్ కార్డుల స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలోని ఒకటవ వార్డు ఏకలవ్య నగర్ ప్రాంతంలో చాలామందికి ఆధార్ కార్డులు లేవని, గౌరవ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి వచ్చిన మేరకు. ఎమ్మెల్యే సూచనతో, ఏకలవ్య నగర్ లో రేపు మంగళవారం (16-07-2024) ఉదయం 10:30 గంటల నుంచి ఆధార్ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , సబ్ కలెక్టర్ విద్యాధరి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. కొత్తగా ఆధార్ కార్డు పొందాలనుకునే వారు ఎవరైనా, ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. దయచేసి నియోజవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శేరీనా కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర -రాపూరు:గురుకుల పాఠ శాల విద్యార్థిని రాపూరు స్థానిక అరుంధతీయ వాడకు చెందిన శెరీషా మృతికి రాపూరు టీడీపీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అర్గనైజేషన్ సెక్రటరీ పచ్చ గళ్ళ రత్నం శెరిషా తల్లిదండ్రులను వారి కుటుంబాన్ని పరామర్శించారు వీరితో పాటు జనసేన వీర మహిళా కొండాపురం కస్తూరి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షు లు చింతగుంట రాజా. తదితరులు మృత దేహానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అరాచక శక్తుల దుష్ప్రచారం: టిడిపినేత కోడూరు కమలాకర్ రెడ్డి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: నెల్లూరురూరల్లోని కోడూరుపాడు గ్రామ సమీపంలోని ఏటిపోరంబోకు భూముల్లో స్థలాలుఇస్తుంటే కొందరు ఓర్వలేని అరాచక శక్తులు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత కోడూరు కమలాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారంకలెక్టర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. వైసిపి నేతలు ఆనం విజయ్ కుమార్ రెడ్డి, కోడూరుపాడు గ్రామంలోఉన్నఓనేతకలిసిఈ భూములపై కన్నేసి రకరకాల కుయుక్తులకుపాల్పడుతున్నారన్నారు. 2008లోఏటి పోరంబోకు భూముల్లో 2400 మందికి పట్టాలుఇచ్చారని, వాటిలో600 మందికిస్థలాలుచూపించామన్నారు.మిగిలినవారికిఇళ్లస్థలాలు చూపించాల్సిఉందనిఆనం విజయ్ కుమార్ రెడ్డిమద్దతుతో ఓ వ్యక్తి ఈభూమిలో కొంత భాగంతనదంటూదొంగ పట్టా సృష్టించి గతంలో కోర్టుకు కూడా వెళ్లారన్నారు. అన్ని విషయాలు అప్పటి కలెక్టర్ ల దృష్టికి తీసుకువచ్చామని వారు కూడా సానుకూలంగా స్పందించారన్నారు.పేదలకు పట్టాలుపంపిణీచేసేసమయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి వైసీపీకిదూరం జరిగిన తర్వాత ఆ భూముల్లో నాటిన రాళ్లను అప్పటి అధికార పార్టీ నేతలు తొలగించారన్నారు. ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి తో పాటు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికిఅప్పుడు తీసుకునివెళ్తే ఆయన

సానుకూలంగాస్పందించిటిడిపి అధికారంలోకి రాగానే పేదలకు న్యాయం చేస్తామని హామీఇచ్చారన్నారు.ప్రస్తుతం పేదలకుభూములను పంచేందుకు రాళ్లునాటుతుంటే ఆనం విజయ్ కుమార్ రెడ్డి తో పాటు కోడూరుపాడు గ్రామంలో ఉన్న ఒక వైసిపి నాయకుడు దీనిని జీర్ణించు కోలేక అవాస్తవాలు ప్రచారం చేయిస్తున్నారన్నారు. వాస్తవాలను ప్రస్తుత కలెక్టర్కు తెలియజేసే అందుకే తాము కోడూరుపాడు గ్రామస్తులతో కలిసివిషయాన్ని జిల్లా కలెక్టర్ కువిన్నవించామన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఅరాచక నేతలఆగడాలు కోడూరుపాడు గ్రామంలోసాగమనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి గౌడ్తోపాటు పెద్దఎత్తునగ్రామస్తులు పాల్గొన్నారు.